# వినియోగహక్కు

viniyogahakku

consumers news website

www. viniyogahakku.com

E-mail:
viniyogahakku@gmail.com

ఎడిటర్–డి.వి. లక్ష్మీనారాయణ

సెల్ - 9948774542

ఆగస్టు 2018 గుంటూరు

## న్యాయస్వేచ్ఛ మాటున చట్టం వధ, న్యాయం చెర. ఒక మెజిస్ట్రేట్ నిర్వాకం

న్యాయ వ్యవస్ధలో దిగువ స్ధాయి న్యాయస్ధానాల్లో (మున్సిబ్ మెజిస్ట్రేట్ కోర్టులు) కొందరు న్యాయమూర్తుల వ్యవహారశైలి న్యాయ వ్యవస్ధ పరువ,ప్రతిష్ఠలకు,గౌరవ మర్యాదలకు తీరని హాని చేస్తున్నాయి.వీళ్లపై విచారణ జరిపి కట్టడి చేయాల్సిన భాద్యత కలిగిన హైకోర్టులోని పరిపాలనాధికారులు ( విజిలెన్స్ రిజిస్ట్రార్ కార్యాలయం ) ఉదాశీన వైఖరి అవలంభించటంతో పరిస్తితి మరింత జటిలమవుతున్నది.మనదేశంలో 3వ స్ధంభం అయిన న్యాయ వ్యవస్ధ ఒక ప్రత్యేకత సంతరించుకుంది.శాసన వ్యవస్ధ,పరిపాలనా వ్యవస్ధకి భిన్నంగా అనేక కట్టుబాట్లతో ,అనేక మంచి సంప్రదాయాలతో కొనసాగే న్యాయ వ్యవస్ధలో దిగువ స్ధాయి కోర్టుల నుండి సుప్రీంకోర్టు వరకు న్యాయమూర్తులందరు క్రమ శిక్షణ, సమయపాలనకి కట్టుబడి ఉంటారు.కోర్టుల పనితీరు నిర్వాహణ కి నిర్ధేశించిన నిభంధనలు అన్ని ఖచ్చితంగా పాటిస్తారు.భాద్యతలు అధికారాలు సమాన నిష్పత్తిలో నిష్పక్షపాతంగా వినియోగిస్తారు అందువలననే న్యాయమూర్తులపట్ల ప్రజానీకానికి ఒక ప్రత్యేక గౌరవ భావం ఉంటుంది.అయితే తులసివనంలో గంజాయి మొక్క మొలచినట్లు కొద్ది సంఖ్యలో దారితప్పిన న్యాయమూర్తుల కారణంగా న్యాయ వ్యవస్ధ గౌరవ ప్రతిష్ఠలకు మసిబారుతోంది.అందుకు ఇటీవల గడిచిన ఏప్రిల్ నెలలో చట్టానికి చిక్కి జైలుపాలయిన కొందరు న్యాయమూర్తుల నిర్వాకం ఒక ప్రత్యక్ష నిదర్సనం. కాని చిన్న చితక అవినీతి, అధికార దుర్వియోగం చాలాచోట్ల జరుగుతూనే ఉన్నాయి. ఒకరిద్దరికి జరిగితే హైకోర్టు పరిపాలనాధికారులు పట్టించుకోరు. అందువలన చట్టానికి చిక్కుతున్న న్యాయమూర్తుల సంఖ్య చాలా తక్కువగా కనపడుచోంది.తగు రుజువులతో అందిన ప్రతి ఫిర్యాదుపై ప్రాధమిక విచాటరణ జరిపి అవశరమైతే కనీసం శాఖాపరమైన చర్యలు చేపట్టాలి .కాని అలాంటి పరిస్ధతి లేకపోవటంతో కొందరు మెజిస్ట్రేట్‌లు యధేచ్ఛగా అధికార దుర్వినియోగానికి ,అనినీతికి

మిగతా 3వ పేజిలో

## అవినీతి నిరోధక చట్ట సవరణ–ఒక పరిశీలన

ఇటీవల కేంద్ర ప్రభుత్వం అవినీతి నిరోధక చట్టానిక కొన్ని సవరణలు చేసింది.ఆ ప్రకారం ప్రజా సేవకులు తమ విధి నిర్వాహణలో చేసే పనులకు వ్యక్తిగతంగా ప్రతిఫలం తీసుకోవటం ఎంత నేరమో లంచం ఇవ్వటం సైతం అంతే నేరంగా చట్టం పరిగణిస్తుంది.ఇక్కడ ఒక సమస్య ఉంది.నిభంధనలకు అనుగుణంగా చేసే పనులకు లంచం ఇవ్వాల్సిరావటం, నిభంధనలకు విరుద్ధంగా ఉభయతారకంగా చేసే పనులకు లంచం ఇవ్వటం.నిభంధనలకు అనుగుణంగా చేయాల్సిన పనికి లంచం ఇవ్వాల్సిన పరిస్తితి ఏర్పడి లంచం ఇస్తే ఆ విషయం వారం రోజులలో అవినీతి నిరోధక అధికారులకు తెలియజేస్తే బాధితునిపై కేసు ఉండదు .లంచం విషయంలో ముందస్తు ప్రణాళిక ప్రకారం లంచం తీసుకుంటుండగా ట్రాప్ చేసి పట్టుకోవటం అన్ని సందర్భాలలో సాధ్యం కాదు.ముఖ్యంగా చిన్న మొత్తాల విషయంలో అసలు సాధ్యం కాదు.చిన్న మొత్తాల విషయంలో సైతం లంచావతారాల ఆట కట్టించే “భారతీయులు “ ఉన్నారు.అందుకు అవినీతి నిరోధక శాఖల్లో సిబ్బంది,అధికారుల కొరత అందుకు అవరోధంగా ఉంది.కాని ఈ చిన్న మొత్తాలలో పోగుపడుతున్న అవినీతి డబ్బు పెద్ద మొత్తాలలో వసూలుచేసే నల్ల డబ్బుకు రెట్టింపుదాకా ఉంటుంది.అసలు ఈ చిన్న మొత్తాలు అవినీతిగా పరిగణలోకి రావు.వంద రూపాయలనుండి 500 వరకు చిన్న మొత్తాలుగా కనిపించే ఈ అవినీతి సామాన్యుల పాలిటి వీడని పీడలా పట్టి పీడిస్తోంది.వందకి అటు ఇటుగా లంచాలు తీసుకునే లంచగొండుల రోజువారి ఆదాయం వెయ్యిదాకా ఉంటుంది.ఒక్కొక్కరిగాచూస్తే ఒక్క వంద రూపాయలేగా లంచం ఇచ్చింది దీనికోసం ఏం ఫిర్యాదు చేస్తాంలే అని సర్దుకుపోతారు.కోట్లాది రూపాయలు కొల్లకొడుతున్నవారి లీలలు చూస్తుంటే చిన్న మొత్తాలకు కక్కుర్తిపడే చిరుద్యోగిపట్ల బాధితునికి సహజంగా సానుభూతి ఉంటుంది.ఆదికాకపోయినా చిన్నమొత్తాల లంచాల విషయంలో వలవేసి పట్టుకోటాన్కి అధికారులు సైతం ఆశక్తి చూపరు.ఇలా చిన్న మొత్తాల లంచాల కేసులు పట్టుకోవాలంటే సిబ్బంది, అధికారులు ఇంకా పదిరెట్లు అధికంగా కావాలి.చిన్న మొత్తాల అవినీతిని అరికడితే సామాన్య ప్రజానీకానికి లంచాల నుండితక్షణ ఉపశమనం లభిస్తుంది.అందుకు తగినంత సిబ్బందిని నియమించాలి.ఫోన్ ద్వారా సమాచారం తెలిపినాగాని అప్పటికపుడు

మిగతా 2వ పేజిలో

## సంపాదకీయం. చిన్నారులపై అత్యాచారాలకు అంతం ఎపుడు?

అభంశుభం తెలియని రెండు సంవత్సరాల చిన్నారుపై సైతం అత్యాతారాలకు పాల్పడే కిరాతకుల ఆగడాలు నానాటికి పెరిగిపోతున్నాయి. అత్యాచారాలకు పాల్పడటమే కాకుండా హింసించటం,హత్య చేయటం వంటి రాక్షస చర్యలు హృదయాలను కలచివేస్తున్నాయి. పాలకురలు చట్టాలను కఠినతరం చేస్తుశిక్షలు పెంచినాగాని అయినాగాని ముకస్మరమూకకు చట్ట బెదురు ఏ మాత్రం కనపడటంలేదు.కారణం మన దేశంలో చట్టాల అమలు ఎంత లక్షణంగా ఉందో నేరగాళ్ళకు బాగా తెలును.అమలులో ఉన్న కొన్నివేల చట్టాల అమలుకి ఏ గతివట్టిందో అందరికి తెలిసిందే.డబ్బు అధికారంతో ఏ చట్టానైనా అవలీలగా చుట్టచుట్టి అటకెక్కించవచ్చు.ఈ వరిస్ధితిలో ఎన్ని చట్టాలు చేసినా ఎన్ని నవరణలు చేసినాగాని అరకొర ఫలితాలే మిగిలేవి.అత్యాచార చట్టాల అములు విషయంలో ఉన్నత స్ధాయివరకు నిర్లక్ష్యంగా వ్యవహరించినా,అధికార దుర్వినియోగానికి పాల్పడినా అదే చట్టం క్రింద నేరస్తునికి విధించే శిక్షతో సమానంగా శిక్ష విధించేలా నిభంధన రూపొందిస్తే చట్టం ఖచ్చితంగా అమలు జరుగుతుంది.చట్ట అమలులో అధికార దుర్వినియోగానికి సంభంధించి ఆరోపణలు వస్తే నిర్ధిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తి ఆయి శిక్షవడాలి.విచారణకి ఎవరినుండి ఎలాంటి అనుమతులు అవశరం లేకుండా అడ్డంకులు తొలగించాలి .ప్రాధమిక సమాచార సేకరణ నుండి తీర్పు వరకు ఏ స్ధాయిలోను అవినీతికి ,అధికార దుర్వినియోగానికి అవకాశం లేకుండా కఠిన నిభంధనలు రూపొందించాలి.అత్యాచార కేసుల్లో నేరస్తులతోపాటు వారికి సహకరించేవారు సైతం భయపడేలా చట్టం ఉండాలి.అత్యాచార కేసుల్లో దర్యాప్తు జరిపే అధికారులకు ,తీర్పులు వెలువరించే న్యాయమూర్తులకు సైతం ఇవుడున్న విధి నిర్వాహళకు సంభంధించి చట్ట పరమైన రక్షణలేవి అమలు కాకుండా అత్యాచార నిరోధక చట్టాలలో ప్రత్యేక నిభంధనలు రూపొందించాలి.అలా చేయనందకాలం ఇతర చట్టాలకు వట్టినగతే ఈ అత్యాచార చట్టాలకు పడుతుంది.

# చట్ట సవరణ...

1వ పేజి తరువాయి

తేలికపాటి విధివిధానాలతో ట్రాప్ చేసి లంచావతారాల ఆటకట్టించాలి.చట్ట ప్రకారం చేయాల్సిన వనికి ఒక్క రూపాయి లంచం ఇచ్చినాగాని అది అవినీతిని ప్రోత్సహించినట్లు అవుతుందని తద్వారా నమాజానికి జరుగుతున్న కీడుని వివరించి ప్రజలను చైతన్యవంతులను చేయాలి.చిన్న మొత్తాల లంచాల విషయంలో పౌరులు ఆధిక నంఖ్యలో అవినీతి నిరోధక అధికారులను ఆశ్రయించేలా ప్రోత్సహించాలి.

కాగా,లంచం ఇవ్వటం సైతం నేరం అనే నిభంధన లోగడ సైతం ఉన్నది.కాకపోతే బాధితుడు అధికారులకు ఫిర్యాదుచేసి వారి సూచనల ప్రకారం లంచం ఇస్తారు కాబట్టి కేసు ఉండదు.అయితే ప్రస్తు నవరణల ప్రకారం లంచం తీసుకున్న వారితో సమానంగా ఇచ్చినవారికి సైతం శిక్ష సమానంగా ఉంటుంది.వారం రోజుల లోపు అధికారులకు తెలియజేస్తే మినహాఇంపు ఉంటుంది.ఈ నిభంధన ఆచరణలో సాధ్యం కాదు.ఎందుకంటే లంచం నగదు రూపంలో ఇచ్చిఉంటే అది నిరూపించటం సాధ్యం కాదు.అపుడు తప్పుడు ఫిర్యాదు క్రింద జమకడతారు.చర స్ధిరాస్తులు లంచంగా ఇస్తే అవి నిరూపించవచ్చు.కాని నిభంధనలకు విరుద్ధంగా వని చేసిపెట్టటానికి లంచంఇచ్చి ఫిర్యాదుచేస్తే తనగొయ్యి తనే తవ్వుకున్నట్లు అవుతుంది.చట్టబద్ధంగా చేయాల్సిన వనికి లంచం ఇస్తేనే ఫిర్యాదు చేయటానికి అవకాశం ఉంది.చట్ట విరుద్ధంగా ఇరువురు ప్రయోజనం పొందిఉంటే సహజంగా ఇరువురు మౌనంగా ఉండిపోతారు.అపుడు ఫిర్యాదుదారు ఉండడు.అందువలన తనకితానుగాగాని లేక 3 పార్టి ఫిర్యాదుపై గాని విచారణ చేవట్టాలంటే అనుమతి పొందాలి.అనుమతి నిరాకరించటానికి లేక సుదీర్ఘకాలం పెండింగులో ఉంచటానికి సంభంధిత పెద్దలు పెద్ద మొత్తంలోనే ఆరగిస్తారు.అలా ఆరగింపులు కోసమే ఈ ముందస్తు అనుమతి నిభంధన.అవినీతి కర్కోటకులపై అనుమతులు రాకపోవటం దాంతో అవినీతి నిరోధక అధికారులకి కేసులు లేక రామకోటి పుస్తకాలు రాసుకోవాలి.

ఇక లంచం ఇవ్వటం నేరం అంటే చట్ట విరుద్ధవనికి లంచం ఇవ్వటం తీసుకోవటం రెండు నేరాలే.ఈ విషయంలో స్పష్టత ఉండాలి.లేకపోతే నిభంధనలకు అనుగుణంగా చేయాల్సిన వనికిసైతం లంచాలు గుంజే ప్రజాసేవకులు తాము అడిగినంత సంభావన ఇవ్వటడానికి అంగీకరించక బేరసారాలు ఆడేవారిని లంచం ఇస్తున్నారని రెడ్‌హాండెడ్‌గా అధికారులకు ఫిర్యాదు చేసి పట్టించే అవకాశం ఉంది.ఇదొక ప్రమాదకర నిభంధన. సరైన వివరణ లేకుండా లంచం ఇవ్వటం నేరంగా ప్రకటిస్తే ఆ నిభంధన దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది.దేశంలో వబ్లిక్ నర్వెంట్లు ఎవ్వరు ఏ వనికి అసలు లంచం తీసుకోనట్లు అవనరార్ధలే లంచాలను అలవాటు చేస్తున్నట్లు ప్రభుత్వం లంచం ఇవ్వటం నేరంగా వరిగణిస్తు చట్ట నవరణ చేయటం హాస్యాన్పదంగా ఉంది.అవినీతిని అరికట్టే ఉద్దేశ్యమే ప్రభుత్వానికి ఉంటే విచారణకు ముందస్తు నిభంధన ఉండేదేకాదు.అనుమతికి కాలవరిమితి సైతం విధించలేదు.లోగడ సుప్రీంకోర్టు 3 నెలల వరిమితి విధించింది.ఆ గడువులోవు అనుమతి రాకపోతే అంగీకరించినట్లు వరిగణించాలని తీర్పువెలువరించింది.లంచం ఇవ్వటం నేరం అంటే ఈ దేశంలో లంచం ఇవ్వకుండా ఏ చిన్న వనైనా జరుగుతుందా?లంచం ఇవ్వటం నేరం అంటే మరి ఆ లంచాలేవో పాలకులే తీసుకుని ఉద్యోగులతో వనులు చేయిస్తారా?అంటే ఇకనుండి లంచాలు నేరుగా వబ్లిక్ నర్వెంట్లకి ఇవ్వకూడదు.పాలకులు ప్రయివేట్‌గా నియమించే దళారులకు ఇచ్చి పనులు చేయించుకోవాలా?లంచాలు ఇవ్వాల్సిన వరిస్తితే లేకపోతే అపుడు లంచం ఇవ్వటం నేరంగా ప్రకటిస్తే దానికి ఒక అర్ధం ఉంది.ఏదిఏమైనా ముందస్తు అనుమతి నిభంధన కారణంగా దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకోవచ్చు.

## న్యాయస్వేచ్ఛ.....

1వ పేజి తరువాయి

పాల్పడుతున్నారు.తద్వారా న్యాయస్వేచ్ఛ మునుగులో చట్టాన్ని వధించి న్యాయాన్ని చెరపడుతున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఒక జిల్లాలోని ఒక మెజిస్ట్రేట్ ముద్దాయి తరపున వకల్తా పుచ్చుకున్నరీతిలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నతీరు ఈ విధంగా ఉంది.తప్పుడు ఆరోపణలతో పిటిషన్‌లు పెట్టి అధికార అనధికారులను బ్లాక్‌మెయిల్‌చేసి డబ్బులు గుంజే ఒక చిల్లర నేరగాడు ఒక నిజాయితీ కలిగిన విలేఖరిపై కుప్పలు తెప్పలుగా వివధ ప్రభుత్వ శాఖలకు ,విచారణా సంస్థలకు పిటిషన్‌లు దాఖలు చేసాడు. కాలక్రమంలో అవన్నినిరాధారాలు ,తప్పుడు ఫిర్యాదులుగా నిర్ధారణ అయినాయి. ఆ క్రమంలో విలేఖరి నేరగానిపై2010 సంవత్సరంలో పరువు నష్టం క్రింద ప్రయివేట్ క్రిమినల్ కేసు దాఖలు చేసారు. సదరు కేసు ఇప్పటికి 129 వాయిదాలు జరిగాయి.వాటిలో కేవలం 4 వాయిదాలకు మాత్రమే విలేఖరి అనివార్య కారణాల వలన గైర్హాజరు అయ్యారు. మిగతా 125 వాయిదాలకు న్యయంగా హాజరు అయ్యారు .ఎట్టకేలకు ఇటీవల విచారణ (ట్రయల్) మొదలైంది.ఆదిలోనే హంసపాదు అన్నచందంగా ఫిర్యాది యొక్క సాక్ష్యం నమోదుతోనే నిభంధనల ఉల్లంఘనలు ప్రారంభం అయినాయి. చివరికి న్యాయమూర్తిపై బాధిత ఫిర్యాది ఉన్నతాధికారులకు । ఫిర్యాదు చేయటందాకా వెళ్ళింది.నిభంధనలకు విరుద్ధంగా ముద్దాయికి అనుకూలంగా వ్యవహరిస్తున్న సదరు న్యాయమూర్తి వ్యవహారశైలి ఫిర్యాదుదారుని ఎంతగానో మానశిక వేదనకు గురిచేస్తోంది.వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

### 1) కేసు వివరాలు నిర్ధిష్టంగా, వివరంగా చెప్పటానికి అనుమతించక పోవటం గురించి -

కేసు విచారణ ప్రారంభం అయ్యింది.అయితే న్యాయమూర్తి ఫిర్యాదికి సంపూర్ణ న్యాయం చేయటంలేదు. మొదటిగ ఫిర్యాది యొక్క సాక్ష్యం (ఛీఫ్ ఎగ్జామిన్) నమోదు చేసారు.కేసు గురించి,ఆరోపణల గురించిగాని,వాటి నిజాల గురించిగాని న్యాయమూర్తి సమాచారం చెప్పనీయలేదు. అంటే ఫిర్యాదు నిర్ధిష్టంగా,వివరణగా (స్పెసిఫిక్‌గా,డిటైల్‌గా) చెప్పనీయలేదు. అందుకు తిరస్కరించారు.అరకొరగా కేవలం 10 లైన్లలోపు సాక్ష్యంతో సరిపుచ్చారు.పరువు నష్టం కేసులో స్పష్టంగా,వివరంగా సాక్ష్యం చెప్పాలని లేకపోతే కేసు వీగిపోతుందని న్యాయవాదులు చెపుతున్నారు.సాక్ష్యం నమోదు చేసిన సమయంలో ముద్దాయి ఎలాంటి అభ్యంతరం చెప్పకపోయినాగాని వివరంగా సాక్ష్య చెప్పనీయలేదు.ఈ విషయంలో ఫిర్యాదికి న్యాయం జరగలేదు.ఫిర్యాది దాఖలు చేసిన రికార్డుల ప్రకారం,మొత్తం ఫిర్యాదిపై ముద్దాయి 29 నిరాధార,తప్పు ఆరోపణలు చేసారు.వాటిపై అర్ధన్యాయస్థానంగా పరిగణించే లోకాయుక్త సంస్థలో మొత్తం 5 కేసులు దాఖలు చేసారు.అవన్నీ మొత్తం 5 కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల జిల్లాస్థాయి అధికారులతో విచారణ జరిపించి ముద్దాయి ఫిర్యాదిపై చేసిన ఆరోపణలన్ని తప్పు, నిరాధార ఆరోపణలుగా రుజువు అవటమేకాక ముద్దాయి అధికారులు ,అనధికారులపై తప్పుడు ఆరోపణలతో పిటిషన్‌లు దాఖలుచేసి చట్ట విరుద్ధంగా డబ్బు వసూలు చేస్తున్నాడని పోలీసు విచారణా నివేదిక రావటంతో గౌరవ లోకాయుక్త న్యాయమూర్తులు త్రోసిపుచ్చారు.వాటిలో కొన్ని వివరాలు అయినాగాని సాక్ష్యంలో చెప్పనీయలేదు.

### 2) సర్టిఫైడ్ డాక్యుమెంట్లు ఎగ్జిబిట్స్‌గా మార్కు చేయకపోవటం గురించి--

కేసు రుజువుచేసే నిమిత్తం ముద్దాయి చేసిన 29 ఆరోపణలు నిరాధారాలు/తప్పు అరోపణలని నిరూపించే రికార్డు పూర్వక ఆధారాలు ,కేసుకి అనుభంధంగా ఉన్న డాకుమెంట్లు 26 దాఖలు చేయగా కేవలం 17 మాత్రమే మార్కు చేసారు.ఫోటోలుకి సంభంధించిన నెగిటివ్‌లు మార్కు చేయటానికి నిరాకరించారు.అలాగే ముద్దాయి తప్పు ఆరోపణచేసి తప్పు సాక్ష్యం చెప్పినట్లు నిర్ధారించిన ఏసిబి కోర్టు తీర్పు, ఒక మెజిస్ట్రేట్ కోర్టువారు శిక్షవిధించిన తీర్పు మార్కు చేయటానికి తిరస్కరించారు..కేసులో ముద్దాయి గత నేరచరిత్ర ప్రాముఖ్యత కలిగిఉంది. కాని దానిని మార్కు చేయటానికి న్యాయమూర్తి నిరాకరించారు.అలాగే ముద్దాయి చేసిన ఒక తప్పు ఆరోపణకి రుజువుగా ఫిర్యాది దాఖలు చేసిన ఒక లోకాయుక్త తీర్పుయొక్క ఒరిజినల్‌డాక్యుమెంటు సైతం మార్కు చేయటానికి నిరాకరించారు. అందువలన ఎగ్జిబిట్స్‌గా మార్కుచేసే నిమిత్తం ఫిర్యాది దాఖలు చేసిన 26 డాక్యుమెంట్లలో ఏ డాక్యుమెంట్ ఏ ఆరోపణ నిరాధార,తప్పు ఆరోపణగా రుజువు చేస్తోందో వివరించే వివరణ పత్రం వాయిదా రోజున న్యాయమూర్తికి అందజేసారు. కాని దానిని తీసుకోవటానికి నిరాకరించి ఎట్టకేలకు ఛీఫ్ ఎగ్జామిన్ జరిగిన తేదీనుండి 11 వాయిదాలువేసి 17 డాక్యుమెంట్లు మార్కు చేసి ముఖ్యమైన మిగతా 9 డాక్యుమెంట్లు కేసుకి సంభంధం లేనివని నోటిమాటగా చెపుతూ , అభ్యంతరాలు నమోదుచేయటానికి తిరస్కరించి మార్కు చేయకుండా నిరాకరించారు.

### 3) ముద్దాయి దాఖలు చేసిన కేసుకి సంభంధంలేని, బోగస్, జిరాక్స్ కాపీలను ఎగ్జిబిట్‌గా మార్కుచేయుట గురించి--

ముద్దాయికి సంభంధించి ఎగ్జిబిట్‌గా మార్కు అయిన అనేక డాక్యుమెంట్లు కేసుకి సంభంధంలేవు.రిలవెంట్ రుజువు చేసే షరతు అయినా విధించలేదు.కాని ఫిర్యాది దాఖలు చేసిన కేసుకి ముఖ్యమైన ఒక డాక్యుమెంటు రిలవంట్ రుజువుచేసే షరతుపై మాత్రమే మార్కు చేసారు.అలాగే కేసుకి సంభంధంలేని కేవలం డిటిపి చేయించి పేరు,సంతకం,తేదీ తదితర ఎలాంటి వివరాలులేని ఒక డాక్యుమెంటు సృష్టించి దానిని వినియోగదారుల ఫోరంలో ఎగ్జిబిట్‌గా మార్కు చేయించి

మిగతా 4వ పేజిలో

## న్యాయస్వేచ్ఛ.....

3వ పేజి తరువాయి

దానిని నర్టిఫైచేయించి ఈ కేసులో ముద్దాయి దాఖలు చేయగా ఫిర్యాది అభ్యంతరం చెప్పినాగాని న్యాయమూర్తి పరిగణలోకి తీసుకోకుండా ఎగ్జిబిట్‌గా మార్కు చేసారు.అలాగే ఏ అనేవ్యక్తి బి అనేవ్యక్తికి నోటీసు జారీచేసారు.అంటే ఆ నోటీసు వీరిరువుల వద్ద మాత్రమే ఉ ంటుంది.కాని సిఅనేవ్యక్తి నర్టిఫైచేసి ఇచ్చారని దాఖలు చేసిన ఒక డాక్యుమెంటు మార్కు చేసారు..ముద్దాయి చట్టాలను ఎంతగా దుర్వినియోగం చేస్తున్నారో అతని క్యారెక్టరు ఎటువంటిదో అర్ధమైపోతోంది.కాని దానిని ఎలాంటి అభ్యంతరం నమోదు చేయకుండా న్యాయమూర్తి ఎగ్జిబిట్‌గా నవెూదు చేసారు.అలాగే 20 సంవత్సరాళ క్రితంనాటి ఒక పాతకాలం పత్రికని జిరాక్స్ కాపి తీయించి వేరొక కోర్టులో ముద్గాయి దాఖలు చేసారు.కాని దానిని అక్కడ మార్కు చేయలేదు.కాని దానిని జిల్లా కోర్టు కాపి సెక్షన్ ద్వారా నర్టిఫై చేయించి ఇక్కడ ఎగ్జిబిట్‌గా మార్కు చేయించారు. ఫిర్యాది అభ్యంతరాన్ని న్యాయమూర్తి పరిగణలోకి తీసుకోలేదు.ఈ విషయంలో న్యాయం కొరకు ఫిర్యాది సిబ్బందిపై జిల్లా న్యాయమూరికి ఫిర్యాదు చేసారు.

### 4) ఫిర్యాదికి న్యాయమూర్తి బెదిరింపులు--

చట్టపరమైన విషయాలు వివరించనీయకుండా ,క్రాస్ ఎగ్జామిన్‌లో ప్రశ్నలకు నంపూర్ణ,అనుభంధ సమాధానాలు చెప్పనీయకుండా గౌరవ న్యాయమూర్తి కోర్టు ధిక్కారం క్రింద చర్యలు తీసుకుంటానని,ప్రవర్తన బాగా లేదని రికార్డులో నవెూదుచేస్తానని. న్యాయమూర్తి ఫిర్యాదిని బెదిరించారు. ముద్దాయి దాఖలుచేసిన డాక్యుమెంట్లు కొన్ని మార్కుచేసే సమయంలో వాటి విశ్వననీయత ,రిలవంట్ గురించి చట్టపరమైన అంశాలు వివరిస్తుంటే లాజిక్ మాట్లాడుతున్నావని కనుక కోర్టు ధిక్కార చర్యలు చేవడతానిని ఒకసారి,కాండకట్ట రికార్డు చేస్తానని మరోక వర్యాయం ఫిర్యాదిని న్యాయమూర్తి తీవ్రంగా హెచ్చరించారు.

### 5) ఇతర అంశాలు--

సివిల్ దావాకి మాదిరి ఇన్ని డాక్యుమెంట్లు దాఖలు చేయటం ఏమిటని ఫిర్యాదిని ప్రశ్నించి రిలవన్స్ గురించి రుజువులు చూపించినాగాని అనేక డాక్యుమెంట్లు ఎగ్జిబిట్స్‌గా మార్కు చేయని న్యాయమూర్తి తద్విరుద్ధంగా కేనుకి నంభంధం లేని,బోగన్ డాక్యువెంట్లు ముద్దాయి దాఖలు చేసినాగాని ఫిర్యాది అభ్యంతరాలన్ని త్రోసిపుచ్చి నిరభ్యరంతంగా దాఖలు చేసినవన్ని (13) వూర్కు చేసారు.అలాగే ఫిర్యాది సాక్ష్యం నమోదు సమయంలో కేవలం 20 నిముషాలు మాత్రమె నమయం కేటాయించిన న్యాయమూర్తి ఫిర్యాదిని క్రాస్ ఎగ్జామిన్ చేసే విషయంలో 4 వాయిదాలు ఒక్కొక్క వాయిదాకి గంట పైన విలువైన కోర్టు నమయం కేటాయించారు. ఒకే వాయిదాలలో కాకుండా కావాల్సినన్ని వాయిదాలు తీనుకోవచ్చని న్యాయమూర్తి ముద్దాయికి నూచించారు. అందువలన దాంతో క్రాస్ ఎగ్జామిన్ టివి సీరియల్ మాదిరి 4 వాయిదాలు కొనసాగింది. క్రాన్ ఎగ్జామిన్ సమయంలో ప్రజోపయోగ అంశాల్లో లోగడ కొందరు నీతి తప్పిన పెద్దలు ఫిర్యాదికి వ్యతిరేకంగా పంపినట్లు చెప్పబడుతున్న తప్పుడు నోటిసులు, నిర్ణయాలు లేక వ్యాఖ్యలను ఫిర్యాదియొుక్క నడవడికి రుజువులుగా చిత్రీకరించిన ముద్దాయి గారడి మాటల ఆధారంగా న్యాయమూర్తి ఇన్ని ఆరోపణలు ఉ ంటే పరువు నష్టం కేసు ఎలా వేసావని ఫిర్యాదిని నిలదీసారు.అంటే ఫిర్యాది పరువు తక్కువ వాడని పరోక్షంగా తీర్పు చెప్పారు.తనకి అనుకూలంగా ఉన్న అంశాల్లో ఫిర్యాది వద్దఉన్న ఒరిజినల్ డాక్యువెంట్లు దాఖలు చేస్తావా అని ముద్దాయి ప్రశ్నించగా అని చెక్క గదిలో తడిసి పాడయిపోయినాయని అనకాశం లేదని ఫిర్యాది చెప్పారు.అయితే ఆఫీను కాపిలు ఉండాలికదా ఎందుకు దాఖలు చేయవని ప్రశ్నించి ప్రవర్తన బాగా లేదని రికార్డులో నవెూదు చేస్తానని న్యాయమూర్తి ఫిర్యాదిని హెచ్చరించారు.అలాగే ఫిర్యాదికి వ్యతిరేకంగా వినియోగదారుల సంఘాలు తీర్మానం చేసినట్లు చెప్పబడుతున్న ఒక బోగస్ డాక్యువెంటుని ముద్దాయి న్యాయమూర్తికి అందించి దానిని ఫిర్యాది ఖండించగా ఆ డాక్యుమెంట్ ఫిర్యాదికి కనీసం చూపించకుండా వావన్ తీసుకున్నారు.అది నిజమైనది అయితే గోవ్యంగా ఉంచాల్సిన అవశరంలేదు.ఇక ఒకే అంశాన్ని ముద్దాయి అనేక వర్యాయాలు ప్రశ్నించినగాని న్యాయమూర్తి నిర్భంధంగా ఫిర్యాదితో సమాధానాలు చెప్పించి నమోదు చేసారు..ఉదాహరణకి అక్రిడిటేషన్,డిక్లరేషన్ రద్దు గురించి నాలుగు పర్యాయాలు సమాధానాలు నవెూదు చేసారు.కొన్ని అంశాల్లో ముద్దాయి తరవున న్యాయమూర్తే అనుబంధ ప్రశ్నలు వేసి సమాధానాలు నమోదు చేసారు.ఛీఫ్ ఎగ్జామిన్ పూర్తి అయిన తదుపరి బాధిత ఫిర్యాది తన కేసు వాయిదాఉన్న రోజుల్లో తన కేసుకి నంభంధించి కోర్టులో జరిగే నంభాషణలు వాయిన్ రికార్డు చేయటానికి ఫిర్యాది విజిలెన్స్ విభాగాన్ని అనుమతి కోరారు.ఉన్నతాధికారుల అనుమతి లేకుండా కోర్టు విచారణ వాయిస్ రికార్టు చేయకూడదని భావించి అనుమతి కోరారు.కాని అనుమతి లభించలేదు.ఫలితంగా ఫిర్యాదికి నిరాటంకంగా అన్యాయం కొనసాగుతోంది.ఇంకా పరువు నష్టం కేసు విచారణ జరుగుతోంది.

సాక్ష్యం సంపూర్ణ సమాచారం నమోదు చేయకుండా,రికార్డు పూర్వక ఆధారాలు సైతం మార్కు చేయకపోతే, 8 నంవత్సరాలుగా ఫిర్యాది రెడిచెప్పినాగాని 129 వాయిదాలకు ఉ దయం నుండి సాయంత్రం వరకు ఎండకు వానకు తడుస్తూ పడిగాపులు పడిన ఫిర్యాది బాధ, కస్టం అంతా నిరుపయోగం అవుతుంది.

సాక్ష్యం నవెూదు విషయంలో,ఎగ్జిబిట్స్ మార్కు చేసే విషయంలో క్రాస్ ఎగ్జామిన్ విషయంలో న్యాయమూర్తి ఉద్దేశ్యపూర్వకంగా తనకి అన్యాయం చేయటానికే ఇలా వ్యవహరిస్తున్నట్లు కనపడుతున్నదని ఫిర్యాది ఉన్నతాధికారులకు పంపిన ఫిర్యాదులో .ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషయంలో ఉన్నత న్యాయస్థానాల్లో సుదీర్ఘ న్యాయ పోరాటం చేయగల ఆర్థిక స్తోమతు, ఆయుషు సైతం తనకు లేదని నిన్నవించుకున్నారు. కనుక విచారణ జరిపి తనకి న్యాయం చేకూర్చవలసినదిగా హైకోర్టుకి చెందిన విజిలెన్స్ రిజిస్టార్‌కి మొురపెట్టుకున్నారు. వారు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.